# Telephonic Conversation between National Security Adviser and Mr. Jake Sullivan, National Security Advisor of U.S.A

January 27, 2021

## జాతీయ భద్రతా సలహాదారు మరియు యు.ఎస్.ఏ జాతీయ భద్రతా సలహాదారు శ్రీ జేక్ సులివాన్ మధ్య టెలిఫోన్ సంభాషణ

జనవరి 27, 2021

జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) శ్రీ అజిత్ దోవల్ 27 జనవరి 2021న తన సహచర యు.ఎస్. జాతీయ భద్రతా సలహాదారు శ్రీ జేక్ సులివాన్‌తో టెలిఫోన్‌లో మాట్లాడారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారుగా నియమితులైనందుకు ఎన్ఎస్ఏ సులివాన్‌కు ఎన్ఎస్ఏ దోవల్ తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

విశాల దృక్పథం మరియు సమ్మిళిత ప్రపంచ క్రమంపై సంపూర్ణ విశ్వాసంతో దిగ్గజ ప్రజాస్వామ్య దేశాలుగా భారత్ మరియు యు.ఎస్.లు వెలుగొందుతున్నాయని ఎన్ఎస్ఏ దోవల్ నొక్కిచెప్పారు. ఈ నేపథ్యంలో ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడం, మారిటైమ్ భద్రత, సైబర్ భద్రత మరియు ఇండో-పసిఫిక్ ప్రాంతం అలాగే దాని వెలుపల సహా ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై సన్నిహితంగా పనిచేసేందుకు ఇరు దేశాలు ప్రత్యేకమైన స్థానంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

ద్వైపాక్షిక అజెండా మరియు ఉమ్మడి ప్రపంచ సవాళ్లపై కలిసికట్టుగా పనిచేసేందుకు యు.ఎస్. ఎదురుచూస్తోందని ఎన్ఎస్ఏ సులివాన్ పేర్కొన్నారు.

సహకారాత్మక విలువలు మరియు ఉమ్మడి వ్యూహాలు అలాగే భద్రతా ప్రయోజనాలపై నిర్మితమైన భారత్-యు.ఎస్. సంబంధాలను మరింత పెంపొందించేందుకు సన్నిహితంగా కలిసి పనిచేయడానికి ఇరువురు ఎన్ఎస్ఏలు అంగీకరించారు. కోవిడ్ తదనంతర సవాళ్లను ఎదుర్కొనే విషయంలో అలాగే సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు సమిష్టిగా పనిచేయాల్సిన ఆవశ్యకతను వారు ఉద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**

**జనవరి 27, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.